


# అను. కౌంష

**కె.బి.కృష్ణ**

**అది ఒక ఏ.సి.హాలు. ఆ హాలులో అధు నాతనంగా రాసుకోవడానికి, వెనక్కు వాలడానికి వీలుగా ఖరీదైన బెంచీలు ఉన్నాయి. ఆ బెంచీలలో సూటు వేసుకున్న యువకులు, మంచి చీరలు కట్టుకున్న యువతులు కూర్చుని ఉన్నారు. ఎయిర్ కండిషన్డ్ కావడం మూలాన చల్లగా ఉంది. వాళ్ళల్లో కొందరు చెవులకు అంటించుకుని సెల్ ఫోన్లో మాట్లాడేస్తున్నారు. వాళ్ళ ముఖాల్లో తెలియని ఆనందం గోచరిస్తోంది.**

ఇంతలో హాలులోకి ఒక స్త్రీ ప్రవేశించింది. ఆమె నీలం అంచు వున్న తెల్లని చీర కట్టుకుంది. నుదుట రూపాయికాసంత బొట్టు, పమిట నిండుగా కప్పుకుంది. చూడగానే గౌరవభావం కలిగేవిధంగా వుందామె. ఆమె ప్రవేశించగానే అందరూ లేచి నిలబడ్డారు.

"ప్రియమైన యువతీ యువకులారా! మీరు చదువుకునే విద్యార్థులు కాదు. మీరు మీ మీ రంగాల్లో ఉన్నత చదువులు చదువుకున్న విద్యాధికులు. నా మీద గౌరవం వుంచినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. థ్యాంక్యూ" అని అనగానే అందరూ కూర్చున్నారు.

"ముందుగా మిమ్మల్ని మీరు పరిచయం చేసుకోండి" అందామె.

వరుసగా లేచి అందరూ తమ తమ పరిచయాలు చేసుకున్నారు. వారిలో డాక్టర్లు, ఇంజనీర్లు, కంప్యూటర్ ఇంజనీర్లు, బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్, ఛార్టర్డ్ ఎక్కౌంటెంట్స్ మొదలైన వారు వున్నారు. కొందరైతే అమెరికా, కువైట్, ఇంగ్లాండ్, కెనడా, నైజీరియా, ఆస్ట్రేలి యాల్లో ఉద్యోగాలు చేస్తున్నవారు కూడా వున్నారు.

పరిచయాలు అయ్యాక "నా ప్రియమైన యువతీ యువకులారా! మీ వంటి విద్యాధికుల మధ్య నిలబడినందుకు నాకు ఎంతో గర్వంగా ఉంది.

జీవితం అంటే ఉన్నత విద్యలు అభ్యసించడం, మంచి ఉద్యోగాలు సంపాదించడం, నెల నెలా వేలు, లక్షలు సంపాదించడం, కోట్లకు కోట్లు బ్యాంకుల్లో జమ చేసుకోవడం అని అనుకుంటారు అందరూ. అలాగే కారుల్లో తిరగడం, ఎక్కడికైనా దూర ప్రయాణం చేయాలంటే విమానంలో తిరగడం, తమ అంతస్థులకు తగవని రైళ్ళు, బస్సులు ఎక్కలేమని, తమ అమూల్యమైన

కాలం వృధా అయిపోతుందని భావిస్తారు అందరూ.

నాణేనికి ఒక వేపు మూడు సింహాల బొమ్మ, మరోవేపు ఆ నాణెం యొక్క విలువ వున్నట్లే ఈ రెంటిలో ఏ వేపు అచ్చు కాకపోయినా ఆ నాణెం చెల్లనట్లే జీవితానికి ఇప్పుడు నేను చెప్పినవి మూడు సింహాలు బొమ్మ అయితే, ఆ నాణెం యొక్క విలువను తెలిపే సంఖ్యే జీవితంలో మరో కోణం. ఈ కోణాన్ని స్పృశించకపోతే మనిషికి జీవితం లేదు." ఆమె ఉపన్యసిస్తుంటే అసహనంగా అటూ ఇటూ కదులుతూ, సెల్ ఫోన్‌లో గేమ్స్ ఆడుతున్న కొందరిని చూసి ఆమె –

"నా ప్రియమైన చిన్నారులారా! సహనంతో ఒక్క పావుగంట నా మాటలు వినండి. అమూల్యమైన ఎన్ని విషయాలు కోల్పోతున్నారో మీకు తెలియజేస్తాను" అనగానే శ్రద్ధగా ఆమెను చూడసాగారు.

పరుగు పందెంలో నడిచే యాంత్రిక జీవితంలో మనం కూడా మర మనుషుల్లా మమతలు కరువైన మనుగడ సాగిస్తున్నాం. బాల్యావస్థ నుండి వృద్ధాప్యం వరకు ఏ దశ తీసుకున్నా అనుబంధాల విషయం నిస్సారంగా ఉంటోంది ప్రస్తుత జీవితం. జీవితంలో ఉన్నత విద్య, మంచి ఉద్యోగం, లక్షల జీతం, కోట్లు బ్యాంకు బ్యాలెన్స్, ఖరీదైన కార్లలో, విమానాల్లో తిరగడం ఎంత అమూల్యమైనదో ఊహించు కోవడానికి ఎంత మధురంగా ఉంటుందో అలాగే మీరు అనుభవించాల్సిన, ఆస్వాదించా ల్సిన ఎన్నో మధురానుభూతులను మీరు కోల్పోతున్నారని చెప్పడానికి నేను చింతిస్తు న్నాను.

మొదట మీ తల్లి, ఆమె కొన్ని కారణాల వలన మిమ్మల్ని హాస్టల్లో పెట్టి వుండవచ్చు. కానీ ఆమె మిమ్మల్ని వదిలి ఉండటానికి ఎంత వేదన అనుభవించి ఉంటుందో మీరు ఊహించలేరు. మీ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆమె తన ప్రేమను త్యాగం చేసిం దని తెలుసుకోండి. కానీ ఇప్పుడు మీకు మీ తల్లి ఏదైనా చెప్తే మీకు విసుగుగా ఉంటుంది. మీరు మీ తల్లికి ఎంతటి విలువైన కానుకలు ఇచ్చినా ఆమెకు అక్కరలేదు. కానీ 'అమ్మా, నిన్ను వదిలి వుండలేకపోయాను. రోజూ నువ్వే గుర్తుకు వచ్చేదానివి' అని ఆమెను మనసారా కౌగలించుకోండి. ఆమె సూర్యోదయానికి మంచు కరిగినట్లు కరిగిపోతుంది. ఈ సున్నిత మైన విషయాన్ని నేటి యువతీయువకులు తెలుసుకోవడం లేదు.

ఇక మీ తండ్రి ఆయన మీ కోసం ఎంతో శ్రమించి సమాజంలో మిమ్మల్ని ఒక శక్తిగా నిలబెట్టడానికి ఎంతో కష్టపడి ఉంటారు. ఆయన శక్తికి మీరు విలువ కట్టలేరు. ఆయనకు బహుమతిగా ఇస్తే లక్షల రూపా యల చెక్కులు ఇస్తే సంతోషిస్తారని అనుకోకండి. చాలా తప్పు. 'నాన్నగారూ మీరు లేకపోతే నేను ఇంతవాడిని అవుతానా, మీ ఆశయాలు నెరవేరుస్తాను. నా కోసం ఎంతో కష్టపడ్డారు. మిమ్మల్ని వదిలి ఎలా ఉండగలిగానో అని ఆయన్ను మీ హృదయానికి దగ్గరగా హత్తుకోండి. అప్పుడు చూడండి ఆయన పులకింత. ఈ పులకింతకు కోట్లకు మించిన విలువ వుంది. నాన్న చదివించాడు. కాబట్టి డబ్బు, బహుమానాలు ఇస్తే సంతోషి స్తాడు అనుకుంటే చాలా పొరబాటని తెలుసు కోండి. అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు ఎంత మంది అన్నయ్య, అక్కయ్య అని ఆప్యాయంగా పిలుచుకుంటున్నారు. ఈ 'హాయ్'లు వచ్చి హాయిగా, ఈ మమకారాలను దూరం చేసే శాయి.

"ఈ పూటకు ఈ విషయాలు చాలు. మరల ఇంకా కొన్ని విషయాలు చెప్తాను" అంటూ ఆమె తన ఉపన్యాసం ముగించింది. ఆమె పేరు మానస. మానసిక శాస్త్రవేత్త ఆమె.

## త్వరగా అప్పు తీరే విధానం



**1వ పద్ధతి :** అశ్విని నక్షత్రం ఉన్న రోజున మేషలగ్న సమయాన పార్ట్ పేమెంట్ చేస్తే ఆ అప్పు ఆ వ్యక్తితో త్వరగా తీరుతుంది.


**2వ పద్ధతి :** అనురాధా నక్షత్రం ఉన్న రోజున వృశ్చికలగ్నం ఉన్న సమయాన పార్ట్ పేమెంట్ చేస్తే ఆ అప్పు త్వరగా తీరుతుంది.

**భద్ర తిథులు :** విదియ, సప్తమి, లేదా ద్వాదశి. త్రిపాద నక్షత్రాలు : కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాఢ, పునర్వసు, విశాఖ, పూర్వాభాద్ర. ఆది, మంగళ, శనివారాలు. ఈ మూడు కలిపి ఒకే రోజున వచ్చినట్లయితే దానిని త్రిపుష్కరయోగం అంటారు. అలా మూడు అంశాలు కలిసిన రోజున పార్ట్ పేమెంట్ చేస్తే అప్పు త్వరగా తీరిపోతుంది.


మంగళవారంనాడు మధ్యాహ్నం 1 గం. 12 ని.లకు పార్ట్ పేమెంట్ చేస్తే అప్పు త్వరగా తీరిపోతుంది.

బుధవారం నాడు తీసుకున్న అప్పు తీరడం చాలా కష్టం. కనుక బుధవారం అప్పు తీసుకోవద్దు.

– ఎ. పార్థసారథి, రామకృష్ణ



# ప్రముఖ నటుడు జెమినీ గణేశన్ అస్తమయం



**ద**క్షిణాది చిత్రసీమలో, శివాజీ గణేశన్, ఎంజి.ఆర్‌ల సమకాలికుడు. తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో 200కు పైగా చిత్రాలలో నటించిన జెమినీ గణేషన్ సోమవారం (21 మార్చి) రాత్రి 1.30 గం.లకు చెన్నైలో మరణించారు. నవంబరు 17, 1920లో 'పుదుకోట్టై'లో జన్మించిన జెమినీ గణేశన్ అసలు పేరు రామస్వామి గణేషన్. 1947 ఆగస్టు 15న జెమినీ స్టూడియోలో చేరిన నాటి నుండి జెమినీ గణేషన్‌గా పేరొందారు. 'మనం పోల్ మాంగల్యం' చిత్రం ద్వారా గుర్తింపు పొందిన గణేషన్ అందాల హీరోగా రాణించారు. ఈయన అయిదుసార్లు వివాహం చేసుకున్నారు. తెలుగు నటి సావిత్రి ఈయన భార్య.

మరణించే నాటికి ఈయన వయస్సు 84 సంవత్సరాలు. ఈయనకు 7గురు కుమార్తెలు. ఒక కుమారుడు ఉన్నారు. హిందీ నటి రేఖ, తమిళ నటి జీజీలు కూడా ఈయన కుమార్తెలే. 1971లో పద్మశ్రీ అవార్డు, తమిళనాడు ప్రభుత్వం నుండి 'కలైమామణి' అవార్డులు అందుకున్నారు.

వైద్య, విజ్ఞాన, కంప్యూటర్, అక్కౌంట్స్, బిజినెస్ రంగాల్లో అత్యున్నత స్థానాల్లో వున్న యువతరం, తమ తల్లిదండ్రులను, తమ ముఖ్య బంధువులను ఆప్యాయంగా పలకరించుకోవడం, మానవ సంబంధాలకు ప్రాముఖ్యత ఇవ్వకపోవడం, వారితో కలిసిమెలిసి ఉండకపోవడం, చాలామందిని నిశితంగా పరిశీలించారు. కొంతమంది అటువంటి తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు విద్య, విజ్ఞానం, ఉద్యోగం, సంపాదన, సంపన్నులుగా బ్రతకడంతో పాటు అనుబంధాలు, మానవ సంబంధాలు కూడా ఎంతటి ప్రాముఖ్యత వహిస్తాయో, నేటి యువతరానికి తెలియజేయడానికి కోచింగ్ క్లాసెస్ నిర్వహించాలని "అను.కామ్" అనే సంస్థ స్థాపించారు. పైన తెలిపిన ఉపన్యాసం, ఆ క్లాసుల్లో ఒక భాగం.

❀ ❀ ❀

అది సుబ్రహ్మణ్యంగారి ఇల్లు. ఆయన అప్పుడే తన డొక్కు సైకిలు వేసుకుని బ్యాంక్‌కి వెళ్ళి వచ్చారు. ఆయన భార్య మంచినీళ్ళ గ్లాసుతో ఎదురు వెళ్ళింది.

"అబ్బాయి కువైట్ నుండి పంపిన చెక్కులు బ్యాంకులో వేశారా? ఎప్పుడు వస్తాయన్నారు, డబ్బులు?" అంది.

"మనకు డబ్బు ఎందుకే. అవి రాగానే ఫిక్సెడ్ డిపాజిట్‌లో వేయమని కాగితం రాసి ఇచ్చి వచ్చాను"

"అబ్బాయి కువైట్‌లో లక్షలు సంపాదిస్తున్నాడు. అమ్మాయి, అల్లుడూ అమెరికాలో ఉన్నారు. హాయిగా కారు కొనుక్కు తిరగమని అమ్మాయి చెప్తుంటే ఏమిటండీ బ్యాంకులు, డిపాజిట్లు వాళ్ళకెందుకు?"

"కాదే. వాళ్ళు ఇంకా డబ్బున్నవాళ్ళు అవ్వాలి. సమాజంలో మన పిల్లలుగా నేను గర్వంగా చెప్పుకోవాలి".

"చాల్లెండి చోద్యం. కువైట్ నుండి చెక్కులు పంపడమేగానీ, ఎప్పుడైనా ఆప్యాయంగా మాట్లాడేడా అబ్బాయి? ఏమిటో మీ తాపత్రయం."

"పిచ్చిదానా పిల్లలు పైకి రావాలి. డబ్బు సంపాదించాలి. సమాజంలో ధనికులుగా నిలబడాలి. నన్ను ఆప్యాయంగా కౌగలించుకుని మాట్లాడలేదనే బాధ నాకు లేదే." ఈ మాటలు ఆయన పెదాల నుంచి వస్తున్నాయి. ఆయన మనసు కొడుకు ఆప్యాయంగా మాట్లాడడని, నాన్నగారూ! అని ప్రేమగా పిలవడని తన మీద అనురాగాన్ని ప్రదర్శించడనీ గూడుకట్టుకున్న దుఃఖం.

"నేనా, మీరా పిచ్చోళ్ళు. లోపల బాధ పెట్టుకుని పైకి ఎంత బాగా మాట్లాడుతున్నారండీ. మీ స్నేహితులతో మీరు చెప్పుకునే మాటలు నేను వినలేదనుకుంటున్నారా?"

"పిచ్చమ్మా తరాల అంతరం. మన తరంలో మనం ఎంతో కష్టపడితేగాని జీవితం నెట్టగలిగే వాళ్ళం కాదు. పిల్లల్ని ఈ స్థితిలోకి తీసుకురావడానికి ఎంతో శ్రమించాం మనిద్దరం. కానీ ఇప్పుడు చూడు చాలా సులభమైపోయింది బ్రతకడం. అందువలన అప్పుడు కష్టాలలో ప్రేమానుబంధాలు ముడిపడిపోయి ఉండేవి. కానీ ఇప్పుడు బ్రతకడం, పైకి రావడం ఎంత తేలికైపోయిందో అలాగే ప్రేమానుబంధాలు కూడా చాలా తేలికైపోయాయి. అమ్మ చాలా కష్టపడిందా, ఏంటి కష్టపడేది, కన్నది కాబట్టి తన కర్తవ్యం చచ్చినట్టు చేసింది. నాన్న ఆయనొకడు పిచ్చోడు. కన్న పాపానికి నన్ను పెంచాడు. చదివించాడు. నా చదువు తెలివితేటలను బట్టి విదేశాలకు వెళ్ళే అవకాశం వచ్చింది. ఆయనేమన్నా పంపించాడా అనుకుంటున్నాడు అబ్బాయి. పిచ్చి జీవితం చాలా తేలికైపోయింది. ఎగిరిపోయే పండుటాకై పోయింది. పండిపోయినాకు రాలిపోయినా, ఎగిరిపోయినా, శిథిలమైపోయినా చెట్టుకు నష్టమేమీ లేదు.

"చాల్లెండి ఈ సారి అబ్బాయి ఇండియాకు వచ్చినప్పుడు ప్రేమగా మాట్లాడతాడులెండి. వాడికి మనసులో మనమంటే ప్రేమ లేదంటారా? వుంది. కానీ పాపం కువైట్‌లో పడే ఇబ్బందులు, డబ్బు సంపాదనలో వున్న కష్టాలు, వాడికి మన గురించి ఆలోచించడానికి సమయం చాలడం లేదు అంతే."

"అవును నిజమే" అన్నారాయన.

"చూడండి మనం అనుకుంటాం గానీ, అప్పారావుగారి అబ్బాయి అమెరికాలో వున్నాడు. డబ్బులు పంపిస్తున్నాడు. వాళ్ళు హాయిగా జీవితం వెళ్ళబుచ్చుతున్నారు. మరి వాళ్ళ అబ్బాయి ప్రేమతో కౌగలించుకోవడం లేదని బాధపడుతున్నారంటారా? డబ్బుంటే చాలండి వెధవ ప్రేమలు, దగ్గరకు తీసుకోవడాలు ఎందుకండీ బాబూ. ఒక వేళ ప్రదర్శించినా అవన్నీ నటనలేగానీ నిజంగా గుండెల్లోంచి రావాలండీ."

"వేదాంతిలాగ నిజం చెప్పావే"

"చూడండి రామారావుగారి అబ్బాయి దుబాయిలో వున్నాడు. లక్షలు అప్పు చేసి పంపారు. ఎంతో ఇబ్బందిపడి. ఇప్పుడేమో

బంగారమే బంగారం. ఆమె వొంటినిండా నగలే. పచ్చని బంగారం, ఇరవై నాలుగు కేరట్ల బంగారం అనుకోండి. అసలు ఆయన భార్య తన కొడుకు ప్రేమగా చూడడం లేదని బాధపడదండి. ఎప్పుడో ఒకసారి మాత్రం ఏమిటోనండి ఎంతో డబ్బు, నగలు ఉన్నాయి. కానీ చూడాలనిపిస్తే వేలకొద్ది మైళ్ళలో ఉండిపోయాడు నా చిన్నారి కొడుకు. గొంతు విని తృప్తిపడిపోతున్నాను. ఏమిటో ఈ ప్రేమానుబంధాలు" అని వాపోయింది.

"అవును నిజమే మరి. ఆమెకుగాని ఆయనకుగాని అకస్మాత్తుగా ప్రాణం పోయిం దనుకో అనాథ ప్రేతాలే కదా వాళ్ళు. చుట్టు పక్కలవాళ్ళు, బంధువులు లాగి పారేయ్యా ల్సిందే గదా!"

"అలాగ అంటారుగానీ, సుబ్బరామయ్య గారి అమ్మాయి, అల్లుడు బొంబాయిలో వున్నారు. వాళ్ళు డబ్బు పంపిస్తారు. అబ్బాయి నైజీరియాలో వున్నాడు. లక్షలు పంపిస్తాడు. కారు కూడా కొని ఇచ్చాడు. కానీ అనుభవించే యోగం ఉండాలి కదండీ. ఆ తల్లితండ్రీ ఎప్పుడూ కొడుకునీ, మనవల్నీ, కూతుర్నీ. మనవల్నీ తలుచుకుని ఒకటే కుమిలిపోతుం టుంది. ఇదేం చోద్యం చెప్పండి. తమ దగ్గరకు వచ్చినప్పుడు కనిపిస్తారు కదా!"

"అవును నిజమే. మనిషి అంతరంగాన్ని స్పృశించలేని నీ తెలివితక్కువతనానికి నవ్వాలో, ఏడ్వాలో తెలియడం లేదే. వాళ్ళు పిచ్చోళ్ళే. డబ్బు బంగారం ఉంటే, ఇంకా మను షులు, ప్రేమలు, బెంగలు, వదిలి వుండలేక పోవడాలు ఎందుకే పిచ్చమ్మా. నువ్వు చెప్పేవి నిజమే" అన్నారు సుబ్రహ్మణ్యంగారు.

ఇంతలో ఫోన్ రింగైంది. గబగబా ఫోన్ఎత్తింది. కువైట్ నుండి ఆ రోజు అబ్బాయి ఫోన్ చేసే రోజు.

"హలో"

"అలాగా? బాబూ ఎప్పుడు వస్తున్నారు?"

"అదేంటి? హైదరాబాద్ నుండి వస్తారా? తిన్నగా ఇంటికి వచ్చేయండ్రా."

"..............."

"అలాగే.. పెట్టేస్తున్నాను" ఫోన్ పెట్టేసింది.

"ఏమిటి సంగతి" అన్నట్టు చూశారాయన.

"అబ్బాయి, కోడలు, మనవలు, మనవ రాలు వారం రోజుల్లో వస్తున్నారట. వచ్చేట ప్పుడు హైదరాబాద్లో 'అను.కామ్' అనే కోచింగ్ సెంటర్ వుందట. అక్కడ రెండు రోజులు కోచింగ్ తీసుకుని వస్తారట"

"ఎందుకు?"

"ఆ సెంటర్లో తల్లితండ్రులతో, బంధువు లతో ప్రేమాభిమానాలతో ఎలా ఉండాలి, అనుబంధం అంటే ఏమిటి, జీవితంలో మానవ సంబంధాలు ఎంత గొప్ప పాత్ర పోషిస్తాయి లాంటివి నేర్పుతారట. అనుబంధాలు, ఆప్యా యత, అనురాగం, ప్రేమానుబంధాలు వగై రాలు గురించి కూడా చెప్తారట. అక్కడ రెండు రోజులు ఉపన్యాసాలు విని వస్తామన్నారు."

"......" సుబ్రహ్మణ్యంగారు ప్రశ్నార్థకంగా చూస్తున్నారు భార్యను.

"ఏమిటా పిచ్చి చూపులు. కొడుకువస్తున్నా దని సంతోషం ఎక్కువైందా?"

"కాదే. నా కొడుకు జీవితం చదువుతున్నం దుకు సంతోషంగా వుంది. ఇంతవరకు సముపార్జించిన విజ్ఞానం కన్నా, ఇది చాలా గొప్పదే.

అన్యోన్యంగా ఉండే దంపతులనీ కని పెంచిన తల్లితండ్రుల రుణం తీర్చుకుంటున్న పిల్లలనీ, ఆత్మీయంగా మెలిగే అక్కా, చెల్లెళ్ళనీ, అన్నదమ్ములనీ చూస్తుంటే ఆనందంతో మాట రాక గొంతు మూగపోతోంది. ఒక్కోసారి ఆ పాత రోజులు జ్ఞాపకాల్లోకి వెళ్ళిపోతాను, కథలు చెబుతూ గోరుముద్దలు తినిపించే అమ్మమ్మ గుర్తుకు వస్తుంది. పాటపాడి జోకొట్టే నిద్రపుచ్చే అమ్మ జ్ఞాపకాలు వెన్ను తడతాయి. ఒళ్ళో కూర్చోపెట్టుకుని బుజ్జగిస్తూ పాలు తాగించే నాన్నగారు కళ్ళల్లో మెదులుతారు. తాతగారి మీసాలతో ఆడుకునే సన్నివేశం గుర్తుకు వస్తుంది. ఒక్కసారి ఆ బంగారు ప్రపంచంలోకి వెళ్ళి తనివితీరా విహరించి వచ్చేస్తుంటాను."

ఏవి ఆ రోజులు? ఎక్కడ ఆ మనుషులు? మళ్ళీ బ్రతికుండగా చూడగలమా? ఆ ఆత్మీయ తలు. ఆ అనుబంధాలు, ఆ ఆప్యాయతలు. ఆ మమతల వెన్నెల మళ్ళీ కురుస్తుందంటావా? అల్లుకుపోయినా ఆ అనుబంధాలలో చిక్కు కుంటామంటావా? ఏమిటో –

"ఏమిటో పిచ్చి మనిషి, పిచ్చిమాటలు. ఎవరికీ అర్థం కాదు" అనుకుంటూ లోపలకు వెళ్ళిందామె.

అవును ప్రేమ, అనురాగం, ఆప్యాయత పిచ్చిలాంటివే. ←

# ఉత్తరాలు

### ఆకర్షణీయంగా ఉంది

ముఖచిత్రంతో వెలువడిన 16.3.05 సంచిక ఆకర్షణీయంగా ఉంది. మగవారి మోసాలని తెలియజెప్పే 'మలుపు' కథ చాలా బాగుంది. రచయితకు అభినందనలు.

**– పి. కార్తీక్, బెంగుళూరు**

### బాగుంటున్నాయి

**16.**3.05 సంచికలో హకీంజానిగారి వ్యాసం ద్వారా 'గుడ్ ఫ్రైడే' గురించి విపులంగా తెలుసుకున్నాం. కథలు, వ్యాసాలు అన్నీ బాగుంటున్నాయి. **– ఎ. మురుగరాజు, చెన్నై**

### హాయిగా నవ్వుకున్నాము

**16.**3.05 సంచిక రజనీకాంత్ ముఖచిత్రం బాగుంది. హకీంజానిగారి వ్యాసం ద్వారా మహాబలిపురం గురించి మాకు తెలియని విషయాలు తెలుసుకున్నాం. నాగార్జునశర్మగారి 'సండే స్పెషల్' కథ చదివి మా ఇంటిల్లిపాదీ హాయిగా నవ్వుకున్నాం. **– ప్రత్యూష, ఉరవకొండ**

### అద్భుతంగా ఉంది

**2**3.3.05 ముఖచిత్రం అద్భుతంగా ఉంది. దీపల్షాని వెరైటీగా చూపించారు. సర్వంతవళి కథ బాగుంది. ఎలక్ట్రాన్గారి కలం తీరే వేరు. అష్టాంగాలతో కూడుకున్న యోగ వ్యాసం ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఇంట్లోనే ఆసనాలు ఎలా చేసుకోవచ్చో రచయిత చాలా చక్కగా తెలియజేశారు. మంచి వ్యాసం. ఎంత ఉన్నత స్థానంలో ఉన్న స్త్రీ అయినా తన పిల్లల కడుపు నింపడం కోసం ఎంతగా ఆరాటపడుతుందో అమృతాసింగ్ ఇంటర్వ్యూ చదివితే అర్థమయింది.

**– ఎన్. శివపార్వతి, ఏలూరు**

### బహు పసందుగా ఉంటున్నాయి

**మా** అభిమాన పత్రిక ప్రియదత్తలో వారం వారం వస్తున్న వంటలు బహు పసందుగా ఉంటున్నాయి. ఆ శీర్షిక ద్వారా కొత్త కొత్త వంటకాలు నేర్చుకుంటున్నాం. మీరూ–మీ ఆరోగ్యం శీర్షిక ఉపయోగకరంగా ఉంది. ప్రతి వారం ఓ కొత్త విషయాన్ని తెలుసుకుంటు న్నాం. **– పి. సాయిసుధ,పాలకొల్లు**